# కృష్ణ జన్మాష్టమి

## సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



## సర్వం శ్రీసాయి

## శ్రీ సాయి నాథ్ మహారాజ్ కి జై !

కృష్ణ జన్మాష్టమి రోజున షిరిడీలో సమాధి మందిరంలో

విశేష కార్యక్రమం గురించి కొన్ని విషయాలు:

మధ్యాహ్న హారతి నుండి

మరుసటి రోజు కాకడ ఆరతి

ముగింపు వరకు

వేణువుతో ఉన్న శ్రీ కృష్ణుడి లోహపు మూర్తి ( విగ్రహం )

ని శ్రీసాయిబాబాకు ముందు ఉంచుతారు.

శ్రీసాయిబాబా సమాధికి ముందు

బాల కృష్ణుని ఛాయాచిత్రం(ఫోటో) ఉంచుతారు.

షిరిడి లో కృష్ణ జన్మాష్టమి రోజున దూప్ ( సాయంసంధ్యా ) ఆరతి

పాడేటప్పుడు

శిరడి మాఝె పండరపురకు ముందు

ఇచ్ఛిత  దీనచాతక తరువాత

**ఈ క్రింద కృష్ణ ఆరతి పాడుతారు:-**

ధావ సఖ్యా రే కృష్ణ మా ఝ్యా

ధావ సఖ్యా తు  ధాప్

కాళీయ దమనా పక్షీ గమనా

తు ఝ్ఘు చ వో ఠీ నాప్

మురహార నందకుమార మునిజన సుఖకారా కీర్తి

అభినవ నవనీత చోరా నటవర దాఖవ తవ ప్రీతీ

కుసుమిత కానన రంజిత, మందస్మిత వదనా తవదాప్

కాళీయ దమనా పక్షీ గమనా తుఝ్ఘుచ వోఠీ నాప్

వృందావన సంచారి కౌస్తుభ మాణిహారీ తూ ఆజ్

తుఝ్ఘు శిష్యువర వాచవిలే తూ అశీ రాఖిలీ లాజ్

కసే సఖ్యా మీ తులా ధాఖవూ వికల మనాచే దాప్

కాళీయ దమనా పక్షీ గమనా తుఝ్ఘుచే వోఠీ నాప్

నీలిమ కుంతల నీలిమ కుండల నీలకమల నయనే

శ్యామల యమున నిర్గుణ సగుణా శ్యామల తవ చరణే

ఠెవ  శిరీ గోపాళా తవకర వ్యక్తిత జీవాలా  పాప్

కాళీయ దమనా పక్షీ గమనా తుజ్హేచ వోఠీ నాప్

శ్రీ కృష్ణ భగవానుని మరాఠీలో భాషలో పాడే హారతి గీతానికి తెలుగులో అర్థము, భావము.

రా... రా... ! నాప్రియ నేస్తమా కృష్ణా ! రా రా !

రారా ! నేస్తమా ! నీవు పరుగున రా !

కాళీయుడనే సర్పము గర్వము అణచినవాడా !

పక్షి (గరుడ ) వాహనము న సంచరించువాడా !

నీ రాకకై ( దర్శనమునకై ) ఎదురుచూస్తున్నాను .

మురహర ( ముర అను రాక్షస సంహారం) చేసినవాడా ! గోకులమున నందుని (పెంపుని తండ్రి ) కుమారుడా ! మునులకు, యోగులకు సుఖశాంతులు ప్రసాదించెడివాడవని కీర్తి పొందినవాడా ! అభినవ ( నేటి భక్తుల మనసులు

దొంగిలించినవాడా ) గోకులమున వెన్నను దొంగిలించినవాడా ! నట వర ( రేపల్లె వాడలో

శేషుని పడగలపై నాట్యమాడి భక్తులను కాపాడినవాడా ! మాయందు నీ ప్రేమను చూపి

అనుగ్రహించు.

చిరునవ్వుగల మోమును కలిగి, వీనులకు విందైన మురళీ గానంతో

భక్తులను ఆలరించువాడా !

సుందరవదనముతో ప్రకాశించువాడా !

రారా ! కృష్ణా రారా ! నీవు రారా !

సుందరమైన బృందావనమున విహరించువాడా !

కౌస్తుభము అను మణిని వక్షస్థలమున ధరించినవాడా !

నీ భక్తులను నిరంతరం రక్షించి కాపాడు తావు.

ఓ మిత్రమా ! నా మనసున గల నిరాశ నిస్పృహలు

ఎలా నీకు వ్యక్తం చేయగలను ?

నీలి రంగుగల అందమైన  కేశములతో,  చెవులకు శోభిల్లుచున్న

కుండలములు (ఆభరణములు ) ధరించినవాడు, పద్మమువంటి

నీలి కనులుగలవాడా !

నీలిరంగు నీటితో యమునా నది ప్రవహించుచున్నది.

నిర్గుణము, సగుణము నిండిన రూపముకల నీ నీలి చరణములను

ఆశ్రయించెదను.

ఓ గోపాలా ! నీ పవిత్ర చేతులతో నన్ను అశీర్వదించు.

కాళీయగమనా ....

కృష్ణ జన్మాష్టమి రోజున షిరిడీలో లో శేజ్ హారతి

అర్ధరాత్రి 12 గంటల 10 నిమిషాలకు ప్రారంభమవుతుంది
దీనికి కారణం కృష్ణ జన్మాష్టమి రోజున ముఖ దర్శనం హాల్లో  బాల
కృష్ణుని చిన్న విగ్రహాన్ని ఉయ్యాలలో ఉంచి  Pulley ద్వారా క్రిందకు
దింపుతారు.

కృష్ణ జననం సూచించే విధంగా
 స్థానిక స్త్రీలు ఒక చిన్న పూజ చేస్తారు.
ఇది రాత్రి పన్నెండు గంటలకి జరుగుతుంది.
ఆ పూజ అయిపోయిన తర్వాతే శ్రీ సాయినాథుల వారికి శేజ్ హారతి
12 గంటల 10 నిమిషాలకు ఆరంభమవుతుంది

శ్రీ కృష్ణుడి జననం అర్ధరాత్రి కదా!

సేకరణ ఆంధ్రీకరణ సమర్పణ

అప్పారావు
రాజమహేంద్రవరం
చిల్లర కృష్ణమూర్తి
చెన్నై